

నేటి దర్శిని తెలుగు దిన పత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 94920 33365

WWW.NETIDARSHINI.COM


# నేటి దర్శిని

RNI NO: TGTEL/25/A0471

తెలుగు దిన పత్రిక

సత్య శోధనే మా లక్ష్యం...

రిపోర్టర్లు కావలెను



జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి
నేటి దర్శిని ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ,
మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తి, అనుభవం
ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్
చేసి సంప్రదించగలరు.

Contact Number
9059328777

రంగారెడ్డి సోమవారం 06-04-2026 సంపుటి: 01 సంచిక : 290 వెల: 2 రూ పేజీలు :08 సంపాదకులు: కట్ట హిమ పావని

Ranga Reddy Monday 06-04-2026 Volume :01 Issue: 290 RS: 2 Pages:08 Editor : Katta HimaPavani




2 లో

# ఉప్పల్‌లో సన్‌రైజర్స్‌కు నిరాశ..

- బోణీ కొట్టిన పంత్ టీమ్..!
- సన్ రైజర్స్‌పై లక్నో సూపర్ జెయింట్స్ విజయం
- ఉప్పల్‌లో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో విక్టరీ
- అజేయ హాఫ్ సెంచరీతో జట్టును గెలిపించిన పంత్

## వరుసగా మూడో మ్యాచులో ఓడిన సీఎస్కే



2 లో

# న్యాయస్థానం పవిత్ర ఆలయం

## న్యాయం కోసం అందరూ వచ్చేది ఇక్కడికే

- ప్రార్థనా మందిరాలకంటే పవిత్రం : సీఎం రేవంత్‌రెడ్డి
- నేర్చుకోవడమే న్యాయవ్యవస్థకు దిక్సూచి
- బుద్వేలులో హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన
- కార్యనిర్వాహక వ్యవస్థతో కలిసి పనిచేయాలి
- అప్పుడే రాజ్యాంగం సజీవం: సీజేఐ జస్టిస్ సూర్యకాంత్

రాజేంద్రనగర్ ఏప్రిల్ 05 (నేటి దర్శిని)
రాజ్యాంగం సజీవంగా ఉండాలంటే న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థలు తమ లక్ష్యాల విషయంలో ఏకీభవించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చెప్పారు. న్యాయవ్యవస్థలో మౌలిక సదుపాయాలనేవి ఐచ్ఛికం కాదనీ, అత్యవసరమేననీ, వాటిని బలోపేతం చేయటం తప్పనిసరి అని అన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు కృషిని కొనసాగిస్తున్నాయని ప్రశంసించారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని బుద్వేల్‌లో రాష్ట్ర హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి జస్టిస్ సూర్యాకాంత్ శంకుస్థాపన చేశారు.

-మిగతా 2 లో





# దద్దరిల్లిన గల్ఫ్..


- ఇంధన సదుపాయాలే లక్ష్యంగా ఇరాన్ భీకర దాడులు
- కువైట్‌లో పవర్, డీశాలినేషన్ ప్లాంట్లపై క్షిపణులు, డ్రోన్ల వర్షం
- బహ్రెయిన్‌లో ఆయిల్ రిఫైనరీపై దాడి.. పెద్ద ఎత్తున మంటలు
- యూఏఈలో పెట్రో కెమికల్ ప్లాంట్‌పైనా విరుచుకుపడ్డ ఇరాన్
- ఇజ్రాయెల్‌లో డ్రోన్ల ఫ్యాక్టరీ ధ్వంసం
- ఇరాక్‌లో అమెరికా ఎంబసీలపై ఇరాన్ మద్దతు గ్రూపుల దాడి

టెహ్రాన్, ఏప్రిల్ 05 (నేటి దర్శిని)
పశ్చిమాసియా యుద్ధం రోజురోజుకూ ఉధృతమవుతున్నది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరికలకు ఇరాన్ ఏమాత్రం తలొగ్గడం లేదు. ఇరాన్ దాడులతో ఆదివారం గల్ఫ్ దేశాలు దద్దరిల్లాయి. ఆయా దేశాల్లోని ఇంధన సదుపాయాలే లక్ష్యంగా ఇరాన్ విరుచుకుపడింది. కువైట్, యూఏఈ, బహ్రెయిన్‌లపై డ్రోన్లు, క్షిపణుల వర్షం కురిపించింది. ఇజ్రాయెల్‌పైనా భీకర దాడులు చేపట్టింది. మరోవైపు ఇరాక్‌లోని అమెరికా దౌత్య కార్యాలయాలే లక్ష్యంగా ఇరాన్ మద్దతు గ్రూపులు దాడులు చేపట్టాయి.

### కువైట్‌లోని విద్యుత్, డీశాలినేషన్ ప్లాంట్లపై దాడి

కువైట్‌లోని ప్రధాన విద్యుత్తు, డీశాలినేషన్ ప్లాంట్లపై ఇరాన్ డ్రోన్ దాడులకు దిగింది.

-మిగతా 2 లో



# హెర్ముజ్‌ను తెరవండి.. లేదంటే!

- పవర్ ప్లాంట్లు, బ్రిడ్జిలు పేల్చేస్తాం
- చమురు వనరులను స్వాధీనం చేసుకుంటాం
- ఇరాన్‌కు మరోసారి డొనాల్డ్ ట్రంప్ తీవ్ర హెచ్చరికలు

వాషింగ్టన్
ఇరాన్‌తో యుద్ధంలో వరుస ఎదురు దెబ్బలు తగులుతుండటంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సహనం కోల్పోతున్నారు. ఈ క్రమంలో ఆయన ఆదివారం ఇరాన్‌పై తీవ్ర పదజాలంతో హెచ్చరికలు చేశారు. హెర్ముజ్ జలసంధిని తెరువకపోతే ఇరాన్‌లోని పవర్‌ప్లాంట్లు, బ్రిడ్జిలను పేల్చివేస్తామని హెచ్చరించారు. ఇది యుద్ధంలో నిర్ణయాత్మక క్షణమని, మరో రెండు రోజుల్లో ఇరాన్‌పై దాడులను ఉధృతం చేస్తామని చెప్పారు. హెర్ముజ్‌ను తెరువాలంటూ ఇరాన్‌ను తీవ్ర పదజాలంతో దూషించారు. లేదంటే మీకు నరకం చూపిస్తానని హెచ్చరించారు. ఇరాన్‌తో చర్చలు కొనసాగుతున్నాయని, ఒప్పందం కుదరకపోతే తీవ్ర పర్యవసనాలు ఎదుర్కొనవలసి వస్తుందని స్పష్టంచేశారు.మరికొన్ని గంటల్లో ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. చర్చలు విఫలమైతే ఇరాన్‌లోని కీలక సదుపాయాలను పేల్చివేస్తామని, ఇరాన్ చమురు వనరులను స్వాధీనం చేసుకుంటామని పేర్కొన్నారు. 48 గంటల్లో హెర్ముజ్ తెరువాలంటూ తాను అల్టిమేటం జారీ చేసినా ఇరాన్ వెనక్కి తగ్గుతున్న సూచనలు కన్పించకపోవడంతో ట్రంప్ తాజా హెచ్చరికలు చేశారు. ఆదివారం గల్ఫ్‌లోని ఇంధన వసతులపై ఇరాన్ విరుచుకుపడింది.

-మిగతా 2 లో

# పశ్చిమ బెంగాల్‌లో మహా జంగిల్ రాజ్ ప్రభుత్వం..

- టీఎంసీ ప్రభుత్వం ప్రజా ధనాన్ని కొల్లగొడుతోంది
- అక్రమ చొరబాటుదారులకు మమత అండగా నిలుస్తోంది
- మాల్దా, సందేశ్‌కాలి ఘటనలు ఆమె ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం.
- టీఎంసీ ప్రభుత్వంపై మోదీ ఫైర్



న్యూఢిల్లీ
పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ ఆధ్వర్యంలోని టీఎంసీ ప్రభుత్వం ప్రజా ధనాన్ని కొల్లగొడుతోందని విమర్శించారు ప్రధాని మోదీ. ఆదివారం ఆయన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కూచ్ బెహర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మహా జంగిల్ రాజ్ నడుస్తోందన్నారు. టీఎంసీ పాలనపై మోదీ మండిపడ్డారు.పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ ప్రభుత్వ పతనం ప్రారంభమైంది. అక్రమ చొరబాటుదారులకు మమత అండగా నిలుస్తోంది. మాల్దా, సందేశ్‌కాలి ఘటనలు ఆమె ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. బెంగాల్‌లో మహా జంగిల్ రాజ్ (ఆటవిక రాజ్యం) నడుస్తోంది. ప్రజా ధనాన్ని టీఎంసీ కొల్లగొడుతోంది. కానీ, మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డ తర్వాత వారు దీనికి తగిన మూల్యం చెల్లించాల్సిందే. జనాభాలో మార్పుల కారణంగా ఒకవైపు మన నేలపైనే స్వేచ్ఛను కోల్పోతున్నాం. ఇంకోవైపు బీజేపీ ఉంది. సొంత నేలపై సగర్వంగా,

-మిగతా 2 లో

# విద్వేషం జొప్పిస్తున్న బీజేపీ

- అసోం సభలో రాహుల్ గాంధీ విమర్శ



2

# పశువులకు డైపర్లు!

- పాక్‌లో విచిత్ర ఘటనలు
- పశువుల పేడపై పన్ను తప్పించుకొనేందుకే



ఇస్లామాబాద్: ఏప్రిల్ 05 (నేటి దర్శిని)
పాకిస్థాన్‌లో పేడ పన్ను దెబ్బకు విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి. బయో గ్యాస్ కార్యక్రమం కోసం 'సుత్రా పంజాబ్' పేరుతో పంజాబ్ సీఎం మర్యం నవాజ్ ప్రతి బర్రెకు దాని యజమాని రోజుకు రూ.30 పన్నుగా

-మిగతా 2 లో



# ఉద్యమంలా నీటి భద్రత

- 100 రోజుల స్పెషల్ డ్రైవ్ శ్రీ కాల్వలు, చెరువులు, చెక్ డ్యామ్‌లకు మరమ్మతులు
- సాగునీటి సంఘాలతో టెలీకాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబు

అమరావతి ఏప్రిల్ 05 (నేటి దర్శిని)
నీటి భద్రత సాధిస్తే.. అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రాన్ని కరువు రహితంగా చేయటమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రాష్ట్రంలో వేసవి కంటే ముందు 6 మీటర్లు, వర్షాకాలం సీజన్ పూర్తయ్యే నాటికి 3 మీటర్ల లోతులో భూగర్భ జలాలు అందుబాటులో ఉండాలని ఆయన నిర్దేశించారు. ఈ నెల 6వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే 'నీటి భద్రత–సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమంపై సాగునీటి సంఘాలు, మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఆదివారం నాడు

-మిగతా 2 లో

## అబద్ధాల పునాదుల మీద గెలిచిన

# రేవంత్‌రెడ్డి

## కాంగ్రెస్ ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకత

- నన్ను బీఆర్ఎస్ నుంచి పంపించి ఐదేండ్లయ్యింది
- కోళ్ళ ఫారాలు కూల్చారు.. భూములు గుంజుకున్నరు
- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



హైదరాబాద్ ఏప్రిల్ 05 (నేటి దర్శిని)
సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాల పునాదుల మీద గెలిచారనీ, ఆ అబద్ధాల పునాదుల మీదనే అయన పాలన కొనసాగిస్తున్నారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఆదివారం మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా శామిర్‌పేటలోని తన నివాసంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందనీ, మీడియాను మేనేజ్ చేస్తూ, పైకి బుకాయిస్తూ, దబాయిస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో దోచుకున్నదంతా కక్కిస్తా అని అప్పుడు రేవంత్‌రెడ్డి అనీ,

-మిగతా 2 లో



## నాదర్‌గుల్‌లో రూ.7వేల కోట్ల

# భూకుంభకోణం

- 373 ఎకరాల భూమిని తన్నుకుపోతున్న కాంగ్రెస్ పెద్దలు
- కబ్జా కంపెనీల వెనుక మంత్రి పొంగులేటి కుటుంబం
- అధికార పార్టీ నేతల ఆక్రమణలు హైడ్రాకు కనిపించడం లేదా?
- ఏవీ రంగనాథ్ చర్యలు తీసుకోకుంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో అక్కడికి వెళ్తాం
- మాజీమంత్రి హరీశ్‌రావు హెచ్చరిక

హైదరాబాద్ ఏప్రిల్ 05 (నేటి దర్శిని)
హైదరాబాద్‌లోని నాదర్‌గుల్‌లో రూ.ఏడు వేల కోట్ల విలువైన భూకుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. అక్కడ సర్వేనెంబర్ 613 (కొత్త సర్వే నెంబర్ 119)లో ఉన్న 373 ఎకరాల ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ పెద్దలు గద్దల్లా తన్నుకుపోతున్నారని అన్నారు. ఈ కుంభకోణం వెనుక ప్రభుత్వ పెద్దలు, మంత్రులున్నారని ఆరోపించారు. అందుకే రక్షకులే భక్షకులుగా మారారని ఆందోళన వ్యక్తం చేశారు.

-మిగతా 2 లో

WWW.NETIDARSHINI.COM
RNI NO: TGTEL/25/A0471
తెలుగు దిన పత్రిక
సత్య శోధనే మా లక్ష్యం
www.epaper.netidarshini.com
సోమవారం 06 -04-2026

## ఆర్సీబీతో మ్యాచులో 43 రన్స్ తేడాతో ఓటమి

- పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానానికి చేరిన ఆర్సీబీ

**న్యూఢిల్లీ**



డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు.. ఐపీఎల్ 2026లో అదరగొడుతోంది. వరుసగా రెండో మ్యాచులో గెలిచింది. ఆదివారం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచులో 43పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో ఐపీఎల్ 2026 పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానానికి చేరింది. ఓటముల హ్యాట్రిక్ నమోదు చేసిన చెన్నై సూపర్ కింగ్స్.. టేబుల్‌లో అట్టడుగు స్థానాన్ని పదిలం చేసుకుంది. ఇక ఈ మ్యాచ్ ఫలితంతో ఐపీఎల్‌లో ఆర్సీబీ వరుసగా నాలుగో మ్యాచులో సీఎస్కేను ఓడించింది.

## హెర్ముజ్‌ను తెరవండి.. లేదంటే!

మొదటి తరువాయి

**టెహ్రాన్‌పై అమెరికా భీకర దాడులు**

ఇరాన్‌పై ఆదివారం అమెరికా భీకర దాడులు జరిపింది. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన కీలక మిలిటరీ నాయకులు మరణించినట్టు ట్రంప్ స్వయంగా ప్రకటించారు. 'టెహ్రాన్‌పై భీకర దాడులు జరిగాయి. ఇరాన్‌ను అవివేకంగా నడిపించిన అనేక మంది మిలిటరీ నాయకులు ఈ దాడుల్లో ప్రాణాలు కోల్పోయారు' అని ట్రూత్ సోషల్‌లో ఆయన రాసుకొచ్చారు. అయితే వారు ఎవరన్నది మాత్రం ఆయన వెల్లడించలేదు. దాడికి సంబంధించిన వీడియోలను కూడా ఆయన పోస్ట్ చేశారు. అయితే ట్రంప్ ప్రకటనపై ఇరాన్ స్పందించలేదు.

## పశ్చిమ బెంగాల్‌లో మహా జంగిల్ రాజ్ ప్రభుత్వం..

మొదటి తరువాయి

తలెత్తుకుని నిలబడగల ఆత్మవిశ్వాసాన్ని అందిస్తుంది. ఒకవైపు సిండికేట్ పాలనలో ఆస్తుల్ని కోల్పోతామనే భయం. ఇంకోవైపు తమ భూమిపై యాజమాన్య హక్కులు కల్పించగలదనే విశ్వాసం ఇవ్వగల పార్టీ" అంటూ బీజేపీ గురించి మోదీ చెప్పారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మోదీ తెలిపారు. అక్రమ చొరబాటుదారుల్ని రక్షించేందుకే మమతా బెనర్జీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం 'సర్'ను అడ్డుకుంటోందని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని, ఈ ఎన్నికలు పశ్చిమ బెంగాల్ భవిష్యత్‌ను నిర్ణయిస్తారన్నారు. ఎన్నికల రోజు టీఎంసీకి భయపడవద్దని మోదీ ప్రజలను కోరారు. ఈ ఎన్నికలు బెంగాల్ ప్రజల్లోని భయాన్ని బయటకు తొలగిస్తాయని అభిప్రాయపడ్డారు. ఇటీవల జడ్జీలు, పౌరులు ఎలా ఇబ్బంది పడ్డారో ప్రజలు చూశారని మోదీ అన్నారు. బెంగాల్‌లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఏప్రిల్ 23, 29 తేదీల్లో ఈ ఎన్నికలు జరుగుతాయి.

## పశువులకు డైపర్లు!

మొదటి తరువాయి

చెల్లించాలని ఆదేశించారు. పాకిస్థానీలు దీన్ని పేడ పన్నుగా పిలుస్తున్నారు. 168 పశువుల కాలనీల్లోని 50 లక్షల జీవాలపై ఈ పన్ను పడనుంది. పన్ను ద్వారా రూ.450 కోట్లను సమీకరించాలని ప్రభుత్వం భావిస్తున్నది. దీంతో కొందరు యజమానులు బర్రెలకు జీరో-వేస్ట్ ఆహారాన్ని అందిస్తున్నారు. మరికొందరు తమ పశువులకు డైపర్లు తొడగడం ప్రారంభించారు. 'పశువుల పేడపై పన్ను వేసినప్పుడు.. మనుషుల మలం పైనా పన్ను వేయకుండా ఉండరు' అనే మాటలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## నాదర్‌గుల్‌లో రూ.7వేల కోట్ల భూకుంభకోణం

మొదటి తరువాయి

ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములుగా ప్రకటించాలని ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు లేఖ రాస్తే నాటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 2008లో ప్రభుత్వ భూములుగా అసెంబ్లీలో ప్రకటించి ఏపీఐఐసీకి అప్పగించారని గుర్తు చేశారు. కౌసల్య, మమత వంటి మహిళా రైతులు 40 ఏండ్లుగా ఆ భూమినే నమ్ముకుని బతుకుతున్నారని వివరించారు. వారికి రూ.ఐదు లక్షలు, రూ.పది లక్షలు ఆశ చూపి వెళ్లగొట్టాలని చూస్తున్నారనీ, బోర్లు, కంచెలను ధ్వంసం చేశారని అన్నారు. నాదర్‌గుల్ భూములు శివరాజ్ బహదూర్‌వేనని ఆయన చెప్పినా 2005లోనే ఆర్డీవో ప్రభుత్వ భూమి అని స్పష్టం చేశారని చెప్పారు. 2017లో హైకోర్టు కూడా ఇది ప్రభుత్వ భూమి అంటూ చెప్పిందన్నారు. ల్యాండ్ సీలింగ్ చట్టం ప్రకారం ఒక వ్యక్తికి 373 ఎకరాలుండే అవకాశం లేదనీ, అయినా 2016లో శివరాజ్ బహదూర్ ఆ భూములను ఆల్ఫా, ఒమేగా, యునిటెక్ కంపెనీలకు విక్రయించారని అన్నారు. చట్టంలోని సెక్షన్ ఎనిమిది, సెక్షన్ 17 ప్రకారం ల్యాండ్ సీలింగ్ డిక్లరేషన్ ఇవ్వకుండా భూములను అమ్మే హక్కు లేదన్నారు. ఆ విక్రయాలు చెల్లవనీ, ఇది సెక్షన్ 22ఏ కింద నిషేధిత జాబితాలో ఉంటుందని కందుకూరు ఆర్డీవో తేల్చిచెప్పారని గుర్తు చేశారు. ఆర్డీవో నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఆ కంపెనీలు హైకోర్టుకు వెళ్తే ఆర్డీవో నిర్ణయమే సరైనదనీ, ఆ భూముల క్రయవిక్రయాలు చెల్లవని సింగిల్ బెంచ్, డివిజన్ బెంచ్ స్పష్టం చేశాయని వివరించారు. అమ్మిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిందన్నారు. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ వాళ్లు సుప్రీంకోర్టుకు వెళ్లారనీ, ప్రస్తుతం జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ ప్రసన్న ధర్మాసనం వద్ద ఆ కేసు మంగళవారం విచారణకు రానుందని అన్నారు. భూభారతి పోర్టల్‌లో చూసినా అది ప్రభుత్వ భూమి ప్రొహిబిటెడ్ ల్యాండ్‌గానే చూపిస్తోందని వివరించారు.

## ఉద్యమంలా నీటి భద్రత

మొదటి తరువాయి

టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇరిగేషన్, వ్యవసాయం, పంచాయతీరాజ్, అటవీ, పశుసంవర్ధక శాఖ సంయుక్తంగా ఈ జల సంరక్షణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సిఎం చంద్రబాబు సూచించారు. నీటి సంరక్షణ-జలవనరుల పరిరక్షణ అంశాలే అజెండాగా 100 రోజుల కార్యాచరణను ఆయన ప్రకటించారు. సాగునీటి సంఘాలు కేంద్రీకృతంగా యాక్షన్ ప్లాన్ అమలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రాష్ట్రంలోని 60 వేల మంది సాగునీటి సంఘాల సభ్యులకు కార్యక్రమ నిర్వహణ చేపట్టే కీలక బాధ్యతలు అప్పగించారు. నీటి భద్రత అంశంలో ప్రజలను భాగస్వాములను చేయాలని, ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మలచాలని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు ఏప్రిల్ 6 నుంచి జులై 14వ తేదీ వరకు నాలుగు దశల కార్యాచరణను ముఖ్యమంత్రి ప్రకటించారు. ఏప్రిల్ 6 నుంచి ఏప్రిల్ 15వ తేదీ వరకు పనుల గుర్తింపు, ఏప్రిల్ 16 నుంచి 20వ తేదీ వరకు గుర్తించిన పనులకు అనుమతులు, ఏప్రిల్ 21 నుంచి జులై 9వ తేదీ వరకు పనులను చేపట్టడం, జులై 10 నుంచి 14వ తేదీ వరకూ పూర్తి చేసిన పనులకు సంబంధించిన నివేదికల సమర్పణ ఉండాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో స్టీరింగ్ కమిటీ విధానపరమైన అంశాలను పర్యవేక్షించాలన్నారు. సాగునీటి సంఘాలు దీనికి చోదక శక్తిగా ఉండాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,697 గ్రామాల్లో భూగర్భ జలాల ఎద్దడి ఉన్నట్టు గుర్తించామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

# ఉప్పల్‌లో సన్‌రైజర్స్‌కు నిరాశ..

**-బోణీ కొట్టిన పంత్ టీమ్..!**
**-సన్ రైజర్స్‌పై లక్నో సూపర్ జెయింట్స్ విజయం**
**-ఉప్పల్‌లో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో విక్టరీ**
**-అజేయ హాఫ్ సెంచరీతో జట్టును గెలిపించిన పంత్**

**న్యూఢిల్లీ**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో రిషభ్ పంత్ సారథ్యంలోని లక్నో సూపర్ జెయింట్స్ బోణీ కొట్టింది. ఆదివారం సన్ రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచులో 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 157 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో సూపర్ జెయింట్స్‌ను కెప్టెన్ రిషభ్ పంత్ ఆదుకున్నాడు. అజేయ హాఫ్ సెంచరీతో మరో బంతి మిగిలి ఉండగానే జట్టును గెలిపించాడు. ఈ ఓటమితో సన్ రైజర్స్ మూడు మ్యాచులలో రెండో ఓటమిని చవిచూసింది. 157 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లక్నో సూపర్ జెయింట్స్‌కు ఓపెనర్లు ఎయిడెన్



మార్క్రమ్ (45), మిచెల్ మార్ష్ (14) మంచి ఆరంభాన్ని ఇచ్చారు. తొలి వికెట్‌కు 37 పరుగులు జోడించారు. గత మ్యాచులో ఓపెనర్‌గా వచ్చిన రిషభ్ పంత్ ఈ మ్యాచులో వన్ డౌన్‌లో బ్యాటింగ్‌కు దిగాడు. సాధించాల్సిన స్కోరు పెద్దగా లేకపోవడంతో ఆచీతూచీ బ్యాటింగ్ చేశాడు. భారీ షాట్లకు పోకుండా.. సమయోచితంగా జట్టును నడిపించాడు. అయితే చివర్లో ఆయుశ్ బదోనీ (12), నికోలస్ పూరన్ (1), అబ్దుల్ సమద్ (16) త్వరగా ఔట్ కావడంతో మ్యాచ్ ఆసక్తికరంగా మారింది. చివరి ఓవర్‌లో లక్నో విజయానికి 9 పరుగులు అవసరం అయ్యాయి. తొలి రెండు బంతులను బౌండరీకి తరలించిన పంత్.. మ్యాచ్‌ను సన్ రైజర్స్‌కు దూరం చేశాడు. ఐదో బంతికి మరో సింగిల్ తీసి.. మ్యాచ్ ముగించాడు. 50 బంతుల్లో 68 రన్స్ చేసి అజేయంగా నిలిచాడు. ఒంటి చేత్తో జట్టును గెలిపించాడు. ఈ విజయంతో లక్నో.. ఐపీఎల్ 2025 పాయింట్స్ టేబుల్‌లో బోణీ కొట్టింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన సన్ రైజర్స్ హైదరాబాద్.. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 156 పరుగులు చేసింది. ఓ దశలో సన్ రైజర్స్.. 26 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. ఈ సమయంలో హెన్రిచ్ క్లాసెన్ (41 బంతుల్లో 62 రన్స్), నితీశ్ కుమార్ రెడ్డి (33 బంతుల్లో 56 రన్స్) చేయడంతో కోలుకుని.. పోరాడే లక్ష్యాన్ని నిర్దేశించింది.

# దద్దరిల్లిన గల్ఫ్..

మొదటి తరువాయి

ఈ విషయాన్ని ఆ దేశ విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆదివారం వెల్లడించింది. ఈ దాడులతో ఆ ప్లాంట్లకు భారీగా నష్టం ఏర్పడిందని, దీంతో రెండు విద్యుత్తు ఉత్పత్తి యూనిట్లను మూసివేశామని, అయితే ఇందులో ఎవరూ మరణించడం కానీ, గాయపడటం కానీ జరగలేదని తెలిపారు. కువైట్‌లోని ప్రభుత్వ కాంప్లెక్స్‌పై కూడా ఆదివారం డ్రోన్ దాడి జరిగింది. ఈ కాంప్లెక్స్ చమురు మంత్రిత్వ శాఖ, కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం ఉన్నట్టు స్థానిక మీడియా తెలిపింది. దాడుల నేపథ్యంలో సిబ్బందిని ఇంటి వద్ద నుంచే విధులు నిర్వహించాలని ఆదేశించామని అధికారులు తెలిపారు. తమ దేశంలోకి దూసుకొస్తున్న క్షిపణులు, డ్రోన్లను చాలావరకు నిరోధించినట్టు కువైట్ మిలిటరీ ప్రకటించింది. అధికారులు జారీ చేసే భద్రతా మార్గదర్శకాలను పౌరులు తప్పనిసరిగా పాటించాలని కోరింది. డ్రోన్ దాడిలో తమ షువైక్ చమురు క్షేత్రం మంటల్లో చిక్కుకుందని కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ తెలిపింది. మంటలను అత్యవసర బృందాలు అదుపు చేస్తున్నాయని, జరిగిన నష్టాన్ని



అంచనా వేస్తున్నట్టు కువైట్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. శుక్రవారం మినియా అల్ అహ్మదీ చమురు శుద్ధి కర్మాగారంపై దాడి తర్వాత ఇరాన్ తన దాడులను కొనసాగిస్తూనే ఉందని పేర్కొన్నది.

**బహ్రెయిన్‌లో బాప్కో ఎనర్జీస్‌పై దాడి**

బహ్రెయిన్‌లోని అతిపెద్ద రిఫైనరీ అయిన బాప్కో ఎనర్జీస్ నిర్వహిస్తున్న సదుపాయంలోని ఒక స్టోరేజ్ ట్యాంక్‌పై ఆదివారం ఇరాన్ క్షిపణితో దాడి జరిపింది. దాడిలో ఆ ప్రదేశంలో భారీగా ఎగసిపడుతున్న మంటలు, నల్లటి పొగతో నిండిన వీడియోను ఇరాన్ ప్రభుత్వ మీడియా ప్రసారం చేసింది. 10 సెకన్ల ఈ క్లిప్‌లో తొలుత అక్కడ భారీ పేలుడు సంభవించి ఆ ప్రదేశం అగ్నిగోళంగా మారిపోయింది. ఆ తర్వాత భారీగా ఎగసిపడ్డ మంటలు, నల్లటి పొగ కన్పించాయి. కాగా, దాడి ప్రమాదాన్ని పసిగట్టి సైరన్‌లు మోగించి పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు బహ్రెయిన్ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. గత నెలలో కూడా ఇరాన్ ఈ ప్రదేశంపై దాడి చేసినట్టు అధికారులు తెలిపారు. గత 24 గంటల్లో తమపై 13 డ్రోన్లతో దాడి జరిగినట్టు బహ్రెయిన్ వెల్లడించింది.

**అమెరికా ఎంబసీకి భారీగానే నష్టం**

రియాద్‌లోని యూఎస్ ఎంబసీపై ఇరాన్ గత నెలలో చేసిన డ్రోన్ దాడిలో గతంలో పేర్కొన్న దానికన్నా భారీగానే నష్టం జరిగిందని అమెరికా మాజీ అధికారులను ఉటంకిస్తూ వాల్ స్ట్రీట్ జర్నల్ (డబ్ల్యూఎస్‌జే) తెలిపింది. ఈ దాడి లో ఇరాన్ రాయబారి క్వార్టర్స్‌తో పాటు కార్యాలయం కూడా పూర్తిగా ధ్వంసం అయింది. మూడంతస్తుల భవనం తీవ్రంగా దెబ్బతింది. మరోవైపు, ఇరాక్‌లోని అమెరికా దౌత్య కార్యాలయాలపై ఇరాన్ మద్దతు గ్రూపులు దాడులు చేసినట్టు అమెరికా ఎంబసీ తెలిపింది.

# న్యాయస్థానం పవిత్ర ఆలయం

మొదటి తరువాయి

ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ హైకోర్టు సముదాయం దేశంలో నే అత్యుత్తమ హైకోర్టుగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కోర్టు గదులు, పరిపాలనా భవనాలు, ఆర్కైవ్స్, నివాస మౌలిక సదుపాయాలు, శిక్షణా కేంద్రాలన్నింటినీ సకల సౌకర్యాలతో ఒకే ప్రాంగణంలో నిర్మించేందుకు ప్రభుత్వం సంకల్పించటం అభినందనీయమన్నారు. న్యాయవ్యవస్థ తన సొంత నిబంధనల ప్రకారం, తన సొంత పరిధిలో పనిచేస్తుందని చెప్పారు. మనం సిద్ధాంతం నుంచి ఆచరణలోకి మారినప్పుడు సంస్థాగత స్వయం సమృద్ధి ఇలాగే ఉంటుందనీ, నేర్చుకోవడం మానేస్తే న్యాయవ్యవస్థ పరిణామం చెందడం కూడా ఆగిపోతుందని వివరించారు. హైకోర్టు ఆడిటోరియంలో జిల్లాల న్యాయ సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు, పౌరుల కోసం న్యాయ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. మూడు అంతస్తుల్లో నిర్మిస్తున్న సెంట్రల్ రికార్డ్ రూమ్ కూడా అంతే ముఖ్యమైనదనీ, భద్రపరిచిన, అందుబాటులో ఉన్న పూర్వ తీర్పులు, ఆ తర్వాత వచ్చే ప్రతి తీర్పునూ బలోపేతం చేస్తాయని చెప్పారు. దీనికి తగినంత ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఇవ్వటం హర్షణీయమంటూ ప్రభుత్వ ప్రణాళికను ప్రసంసించారు. సుస్థిర మౌలిక సదుపాయాలను మొదటి నుంచే డిజైన్‌లో పొందుపరిచారన్నారు. ఈ భవనం తరతరాల న్యాయమూర్తులకు, వ్యాజ్యదారులకు సేవలందించే ప్రాంగణం కాబట్టి ఈ భూమిని గౌరవించాలని సూచించారు. కొత్త భవనం కోసం వందెకరాలు కేటాయించడమేగాకుండా, ఈ ప్రాజెక్టుకు రూ.2,500 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సీజేఐ ధన్యవాదాలు తెలిపారు. రాబోయే వందేండ్ల పాటు సేవలందించేలా రూపొందించిన ఈ కొత్త హైకోర్టు ప్రాంగణం రెండేండ్లలో పూర్తవుతుందని చెప్పారు. 2024లో శంకుస్థాపన చేసిన జోన్-1 పురోగతిపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ, జోన్-2 కూడా మరో కీలకమైన మైలురాయిగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పీఎస్ నరసింహ, ఉజ్జల్ భూయాన్, ఎస్‌వీ భట్టి, అలోక్ అరధే, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్‌కుమార్ సింగ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, రోడ్లు, భవనాల శాఖ సెక్రెటరీ వికాస్‌రాజ్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌జీ కర్ణన్, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఈ భవన నిర్మాణ డ్రాయింగ్‌లు, కోర్టు నమూనాలను సీజేఐ, సీఎం తదితరులు పరిశీలించారు.

**ప్రార్థనా మందిరాలకంటే పవిత్రం : సీఎం రేవంత్‌రెడ్డి**

కోర్టును నిర్మిస్తే ఒక పవిత్ర స్థలాన్ని నిర్మించినట్టే. గుడి, మసీదు, చర్చి కంటే ఎక్కువగా అన్ని మతాల వారందరికీ ఇది ఒక పవిత్రమైన ప్రదేశం. తన ప్రజా జీవితంలో ఈ శంకుస్థాపన సందర్భాన్ని ఒక అరుదైన, చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుంది. ఏ నాయకుడి జీవితంలోనైనా కోర్టు సముదాయాన్ని నిర్మించటమనేది అరుదుగా జరుగుతుంది. శాసన, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థలు స్వయంప్రతిపత్తితో, పరస్పర ఆధారితాలుగా గౌరవంతో పనిచేస్తాయి. సామాన్య పౌరుడు న్యాయం కోసం తట్టే చివరి ద్వారం, ఆఖరి ఆశ్రయం న్యాయస్థానమే. నూతన హైకోర్టు సముదాయం న్యాయానికి ప్రతీకగా, ప్రజాస్వామ్యానికి క్రియాశీల జీవనాడిగా నిలవాలి. రాబోయే వందేండ్లపాటు పేదలు, బలహీనులు, గొంతులేనివారు, అణగారిన వారు తమ వాణిని వినిపించుకోవడానికి వీలుగా ఈ న్యాయ దేవాలయం తన సేవలందించాలి. ప్రజాస్వామ్య విలువలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. న్యాయవ్యవస్థకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించటమనేది కార్యనిర్వాహకవర్గం ముఖ్యమైన బాధ్యత. కోర్టులోని అన్ని విభాగాలు పరస్పర గౌరవంతో కలిసికట్టుగా పనిచేయాలి. ఘర్షణలకు దూరంగా ఉండాలి. తీర్పులు, తీర్మానాలకే కాకుండా, న్యాయవ్యవస్థ పరిశీలనలు, అభిప్రాయాలను కూడా గౌరవిస్తాం. హైదరాబాద్‌లోని ప్రస్తుత హైకోర్టు భవనానికి చారిత్రకంగా ఎంతో ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఉన్నప్పటికీ అది వ్యాజ్యదారులు, న్యాయవాదులు, సిబ్బంది అవసరాలను ముమ్ముందు తీర్చలేవు. అందువల్లే అత్యాధునిక ప్రాంగణాన్ని నిర్మించేందుకు సంకల్పించాం.

## విద్వేషం జొప్పిస్తున్న బీజేపీ

**అసోం సభలో రాహుల్ గాంధీ విమర్శ**



గౌహతీ : ప్రజల మధ్యన విభజన తీసుకొచ్చి రాజకీయ లబ్ధి పొందేందుకు బీజేపీ విద్వేషం వ్యాప్తి చేస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యం లో అసోంలోని బిశ్వనాథ్ చరియాలీలో ఆదివారం నిర్వహించిన ప్రచార సభలో రాహుల్ ప్రసంగించారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మను విద్వేషం విరజిమ్మే నేతగా ఆయన పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే.. హిమంత క్షమాపణలు కోరినా.. వదిలిపెట్టబోమని, చట్టపరంగా కచ్చితంగా చర్యలు తీసుకుంటామని రాహుల్ అన్నారు. హిమంతను దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రిగా రాహుల్ పేర్కొన్నారు. అసోంకు చెందిన సుప్రసిద్ధ గాయకుడు, కీర్తిశేషులు జుబిన్ గర్గ్.. రాష్ట్ర ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు తన జీవితాంతం కృషి చేశారన్నారు. ఆయన ఎవరితోనూ దురుసుగా ప్రవర్తించలేదన్నారు. తమ కాంగ్రెస్ పార్టీ భావజాలం కూడా అలాంటిదేనని, ద్వేషానికి వ్యతిరేకంగా ప్రేమను పంచడమే తమ సిద్ధాంతమని తెలిపారు. అస్సాంలో తాము అధికారంలోకి వస్తే.. జుబిన్ మృతి కేసులో దోషులను 100 రోజుల్లోగా శిక్షిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని ఆరు సామాజిక తరగతులకు షెడ్యూలు తెగ (ఎస్టీ) హోదా ఇస్తామని, తేయాకు కార్మికులకు రోజుకు రూ.450 చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అబద్ధాల పునాదుల మీద గెలిచిన రేవంత్‌రెడ్డి

మొదటి తరువాయి

ఇప్పుడు ఎందుకు కక్కించడం లేదని ప్రశ్నించారు. సీఎం భక్వాస్ మాటలు మాట్లాడుతున్నారనీ, భూములు అన్యాక్రాంతమవుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. తనను కేసీఆర్ బీఆర్ఎస్ నుంచి బయటికి పంపించి ఐదేండ్లు అవుతుందనీ, ఇప్పుడు తాము పార్టీ మారుతున్నానని కొంతమంది పోస్టర్లు వేస్తున్నారని ఖండించారు. పార్టీలు మారడం బట్టలు మార్చినంత ఈజీ కాదనీ, తానే పార్టీలు మారకూడదనే సందేశం ఇచ్చినట్టు తెలిపారు. 25 ఏండ్లు బీఆర్ఎస్‌లో ఉన్నందుకు అత్యధికంగా పరిచయం ఉన్నవారు, అభిమానించేవారు ఆ పార్టీలో ఇంకా ఉన్నారని చెప్పారు. తనను పోగొట్టుకుని కేసీఆర్ తప్పు చేశారని ప్రజలు అంటున్నారనీ, పెద్ద ఎత్తున చర్చ జరుగుతుందన్నారు. మళ్ళీ వీరందరూ కేసీఆర్‌తో కలుస్తారనే చర్చ జరుగుతోందనీ, ఇందులో నిజం లేదన్నారు. తనను బీఆర్ఎస్‌లో బర్తరఫ్ చేయడమే కాకుండా ఇబ్బందులు పెట్టారని గుర్తు చేశారు. కోళ్ళ ఫార్మ్‌లు కూల్చారనీ, భూములు గుంజుకున్నారనీ, తాను లీగల్‌లుగా కొనుక్కున్నవి సైతం చెరబట్టారనీ, ఈ విషయమై సీఎంకు లేఖ రాస్తానని తెలిపారు. బీజేపీ ఎంపీలు ఆరు మంది ఉన్నారనీ, తమ ఎమ్మెల్యేలతో కలిసి కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. జీహెచ్‌ఎంసీ పరిదిలో జరిగే ఎన్నికలపై సర్వేలు చేస్తున్నామనీ, తప్పకుండా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను ఓడించేందుకు కాంగ్రెస్‌లోకి వెళ్లి ఉంటే మంత్రినో, డిప్యూటీ సీఎంనో అయి ఉండేవాడిని అని తెలిపారు. తాను పదవుల కోసం పాకులాడననీ, తన పట్ల చిల్లర మాటలు మాట్లాడుతున్నారన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

● రైతులతో కలిసి పిఎసిఎస్ కేంద్రాల పరిశీలించిన నోముల భగత్ కుమార్



**నిడమనూర్, ఏప్రిల్05 (నేటి దర్శిని):**
త్రిపురారం మండల కేంద్రంలో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రైతులు పండించిన యాసంగి వరి ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. పంట చేతికి వచ్చినా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర కార్యక్రమాల్లో నిమగ్నమై రైతాంగ సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని, రైతులకు సరైన గిట్టుబాటు ధర అందించడం లో కూడా విఫలమైందని ఆరోపించారు. మిల్లర్ల వద్ద కూడా రైతులకు అన్యాయం జరుగుతోందని, కొంతమంది రాజకీయ నాయకుల వసూళ్ల కారణంగా మిల్లర్లు గిట్టుబాటు ధర ఇవ్వకుండా ఉన్నారని తెలిపారు. తెలంగాణలో "ఆర్ఆర్ టాక్స్" పేరుతో వసూళ్లు జరుగుతున్నాయని ఆరోపించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరిగిందని, రైతు బంధు వంటి పథకాల ద్వారా రైతులు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రైతులకు అన్యాయం జరిగితే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించిన ఆయన, వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల పంటను తక్షణమే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరం లక్ష్మీకృష్ణ, శ్యాంసుందర్ రెడ్డి, మజ్జిగపు వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు జంగిలి శ్రీనివాస్, కామిరెడ్డి కృష్ణారెడ్డి, కామిరెడ్డి చంద్రారెడ్డి, అనుముల సత్తిరెడ్డి, బాత్కు నాగయ్య, కంటిపూడి రామారావు, పజ్జూరి పాపయ్య, గూర్పు కోటిరెడ్డి, నగిరి వెంకన్న, చింతకాయల యాదయ్య, షేక్ దస్తగిరి, విజయ్, తాటికొండ తిరుపతయ్య, శివకుమార్, బురాన్, గణేష్ తదితర నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

● ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం
● పేదలకు ఇందిరమ్మ ఇండ్లు గొప్ప వరం
● మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు




**చండూరు, ఏప్రిల్05 (నేటి దర్శిని):**
స్థానిక చండూరు మున్సిపల్ కార్యాలయము నందు ఆదివారం నాడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మున్సిపల్ పాలకవర్గము , కమిషనర్ , ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అదేవిధంగా "హ్యాపీ సండే" కార్యక్రమములో భాగంగా ఉదయం: 9:00 గంటలకు గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు స్కూల్ విద్యార్ధులతో యోగా కార్యక్రమము నిర్వహించడం జరిగింది. తదుపరి 3వ వార్డులో డిగ్రీ కాలేజీ ప్రక్కన గంజి భ్రమరాంభ ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమములో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ యోగ చేయడం మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని, ప్రతి రోజూ యోగ చేయడం అలవాటు చేసుకోవాలని పాఠశాల విద్యార్థులకు చెప్పారు. మరియు తెలంగాణా ప్రజా ప్రభుత్వశీ ప్రతిష్టాత్మకశీగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం వలన నిరుపేదలకు సొంత ఇంటికల నెరవేరిందని, పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరిందని, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు గొప్ప వరమని అన్నారు. మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం మాట్లాడుతూ యోగ చేయడంవలన మనసు ఏకాగ్రత చదువు పైన దృష్టి సాదిస్తారని పాఠశాల విద్యార్థులకు చెప్పడం జరిగింది మరియు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి తెలంగాణా ప్రభుత్వశీ అందిస్తున్న ఆర్థిక సహాయం పేద ప్రజలకు చాల ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమములలో వైస్ చైర్ పర్సన్ భూతరాజు దశరథ, కౌన్సిల్ సభ్యులు శ్రీమతి తెలుకుంట్ల రాజకుమారి, బుషిపాక వాసు, సామ సుజాత, జెల్ల ధనమ్మ, కోన్రెడ్డి మధు, కోడి సుష్మవెంకన్న, కటకం రమేష్, అయుష్ యోగ ఇన్స్టక్టర్ ఇడికూడా వెంకటేష్,వార్డు ఆఫీసర్స్ శ్రీరాములు,సాయి రామ్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం.అరవింద్ రెడ్డి, బిల్ కల్లెక్టర్స్ మహేష్, రమేష్, మంజుల,మెప్మ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది..



# బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

● జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్.





**మిడ్జిల్, ఏప్రిల్ 05, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):**
బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ప్రభుత్వ విప్ ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి కుష్బూ గుప్త, ఐఏఎస్ మరియు జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపిఎస్ కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ గారు భారత స్వాతంత్ర్య సమరయోధుడిగా, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, సమాన హక్కుల సాధనకు ఆయన చేసిన సేవలు అపారమని పేర్కొన్నారు.ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, సమానత్వం, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్పీ సూచించారు. యువత బాబు జగ్జీవన్ రామ్ గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అలాగే ప్రజలకు న్యాయం చేయడం, శాంతి భద్రతలు కాపాడడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యతగా భావించి విధులు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. సమాజంలో శాంతి, సౌహార్ద వాతావరణం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఏసుక్రీస్తు పునరుద్దాన వేడుకలు...



**ఆమనగల్లు,ఏప్రిల్05(నేటి దర్శిని ప్రతినిధి):**
ఏసుక్రీస్తు సర్వలోక పాప పరిహారార్థమై ఈ లోకంలో మానవరూపం దాల్చి,మరణించి మూడో రోజు తిరిగి మహిమ శరీరంతో లేచిన నిజ దేవుడు ఏసుక్రీస్తు అని పాస్టర్ బాలరాజు అన్నారు.ఆదివారం ఆమనగల్లు పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఏసుక్రీస్తు పునరుద్దానం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఎంబి చర్చిలో ఏసుక్రీస్తు పునరుద్దాన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ బాలరాజు మాట్లాడుతూ యేసు క్రీస్తు ఈ లోకంలో సర్వమానవాళి చేసిన పాపాల నుండి విముక్తిని పొందేందుకు సిలువలో మరణించి తిరిగి మూడవరోజు లేచాడని, ఆయన నేర్పిన శాంతి, సమాధానమే నేడు ప్రజలు అనుసరిస్తున్నారని చెప్పారు. బైబిల్ ఈ లోకంలో మానవుడు ఎలా జీవించాలో, సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలో నేర్పించింది తప్ప,చెడు మార్గాన్ని ఎప్పుడూ నేర్పించలేదని చెప్పారు. క్రైస్తవులు ఈ సమాజం పట్ల బాధ్యత కలిగి జీవిస్తారని ఎవరికీ కీడు చేసే ఉద్దేశం ఉండదని వివరించారు.క్రీస్తును పోలిన వారై సమాజం పట్ల ప్రేమ,శాంతి, సమాధానాన్ని మాత్రమే క్రైస్తవ సమాజం ఈ లోకానికి నేర్పిస్తుందని సూచించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో సంఘ సభ్యులు, భక్తులు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు లక్ష్మణ్, ఏలియా, సామెల్, పురుషోత్తం, తానయ్య, యాదయ్య, భాస్కర్ ,లావణ్య, సంతోష, సరోజా, తబితమ్మ, సృజనమ్మ,విజయ,సునీత,సంఘ సభ్యులు,భక్తులు, విశ్వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆవిర్భావ దినోత్సవం నాడు బిజెపి జెండాను ఎగరవేసిన బిజెపి నాయకులు..



**ఆమనగల్లు,ఏప్రిల్05(నేటి దర్శిని ప్రతినిధి):**
ఆమనగల్లు పట్టణంలో ఆదివారం బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై బిజెపి జెండాను బిజెపి నాయకులు ఎగరవేశారు.బిజెపి నాయకులు కర్నాటి విక్రమ్ రెడ్డి, గోజే ఆనంద్,గోరటి నరసింహ మాట్లాడుతూ బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఇచ్చిన పిలుపుతో బిజెపి శ్రేణులు పార్టీ జెండాను గర్వంగా ఆవిష్కరించాలని వారు అన్నారు.దేశం కోసం అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తకు ఈరోజు ఒక ప్రేరణ అని, బిజెపి కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదు, దేశభక్తి, సేవ,మరియు సుశాసనం కోసం నడిచే ఒక మహోన్నత ఉద్యమం.బిజెపి జెండా ఎగురుతున్న ప్రతిక్షణం, "సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్"అనే మా సంకల్పాన్ని మరింత బలపరుస్తుంది అని అన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానానికితీసుకెళ్లే దిశగా ప్రతి కార్యకర్తగా మన బాధ్యతను నెరవేర్చుకుందాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో విక్రమ్ రెడ్డి, గోరటి నరసింహ,రవి రాథోడ్, గోజే ఆనంద్,పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# సత్య సాయి సేవ సమితి చలివేంద్రాన్ని ప్రారంభించిన ఆమనగల్లు ఎస్ హెచ్ఓ వెంకటేశ్వర్లు...





**ఆమనగల్లు,ఏప్రిల్05(నేటి దర్శిని ప్రతినిధి):**
ఆమనగల్ మునిసిపాలిటీ పట్టణంలో శ్రీ సత్య సాయి సేవా సమితి ఆమనగల్ శాఖ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని స్థానిక ఎస్ హెచ్ఓ, ఎస్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఎస్ హెచ్ ఓ వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి చలివేంద్రం శుభ్రంగా ఏర్పాటు చేసి సత్య సాయి బాబా వారి సూచనలు పాటిస్తూ ఎంతో ఆనందకరమని, చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల మన్ననలు పొందుతున్న సత్య సాయి సేవ సమితి భక్తులు అని వివరించారు. సత్యసాయి సేవా సమితి కన్వీనర్ దొంతు శ్రీను మాట్లాడుతూ గత 32 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ద్వారా ప్రజలకు చల్లని నీటి ద్వారా ప్రజల దాహార్తిని తీరుస్తున్నాము. ప్రతిరోజు మట్టికుండలని శుభ్రపరచి అందులో మినరల్ వాటర్ నింపుతున్నాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దొంతు పుల్లయ్య,దొంతు శ్రీను,ఉప్పు శ్రీశైలం,ఆలేటి నారాయణ సాగర్,కృష్ణారెడ్డి,గోల్డ్ రాము,ఎన్ ఆర్ ప్రభాకర్,పోలిశెట్టి శ్రీనివాస్,ఆమనగంటి సంజీవ్ కుమార్, అప్పం తిరుపతయ్య, దాస శ్రీనివాసులు, విజయ్ కుమార్, ఆమనగంటి నాగభూషణం అయ్యగారు, మహమ్మద్ సమీహుద్దీన్, శంకర్,అల్లాజి,ఎన్ శ్రీధర్,గోల్డ్ బ్రహ్మం,నాగిళ్ల లింగం,తదితరులు పాల్గొన్నారు.

# జన గణనలో ఓబీసీల కోసం ప్రత్యేక కాలం చేర్చాలి

**● ఓయూలో యాదవ రాజకీయ సదస్సు వాల్ పోస్టర్ విడుదల**



**హైదరాబాద్, ఏప్రిల్ 05 (నేటి దర్శిని):** కేంద్ర ప్రభుత్వం జన గణనలో ఓబీసీల కోసం ప్రత్యేక కాలమ్ బాక్స్ ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జన గణనలో ఓబీసీల కాలమ్ లేకపోవడం ఓబీసీల బాధాకరమన్నారు. జనగణనలో ఓబీసీల కాలమ్ చేర్చకపోవడం వెనుక కుట్రలు దాగి ఉన్నాయని యాదవ జేఏసీ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ గారు అన్నారు. ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట యాదవ రాజకీయ సదస్సు వాల్ పోస్టర్ ను యాదవ జేఏసీ వైస్ చైర్మన్ చిలుకల శ్రీనివాస్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గంగుల మధు యాదవ్, ప్రధాన కార్యదర్శి బీనవేని మల్లేష్ యాదవ్, సీనియర్ అడ్వకేట్ నాగుల శ్రీనివాస్ యాదవ్ తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ. ఈనెల 13 తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బీపీ మండల్ వర్ధంతినీ పురస్కరించుకొని యాదవ రాజకీయ నాయకుల సదస్సును నిర్వహిస్తున్నామని అన్నారు. దేశ జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న ఓబీసీలను లెక్కించడానికి కేంద్ర ప్రభుత్వానికి, బీజేపీ పార్టీకి ఓబీసీలు కనిపించడం లేదన్నారు. ఓబీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీ మౌనం వహిస్తుందని అన్నారు. ఉద్యమాల గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ పై యాదవుల తిరుగుబాటు మొదలైందన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ జేఏసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజి యాదవ్, లీగల్ సెల్ అధ్యక్షుడు అరుణ్ యాదవ్, యాదవ జేఏసీ నేతలు, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాలకు ప్రభుత్వం చేయూతనందించాలి..

**● దళితులకు సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలి.. దావు రమేష్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు**



**(నేటి దర్శిని):/గోదావరిఖని: ఏప్రిల్ 05** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన బాబు జగ్జివన్ రావు జయంతి కార్యక్రమంలో దావు రమేష్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ... జిల్లాలో అట్టడుగు వర్గాలు వివక్షకు గురి కాకుండా ఉండడానికి ప్రతి ప్రైవేటు కార్పొరేట్ స్కూలులో వంద మంది విద్యార్థులకి అడ్మిషన్లు ఉచితంగా ప్రభుత్వం తరఫున ఇప్పించాలన్నారు. పేద దళిత ప్రజలకు ప్రతి ఇంటికి ఉచితంగా సోలార్ ప్లేట్లను అమర్చాలి. దళిత విద్యార్థులకు ఉచితంగా ఈవి స్కూటర్స్ అందజేయాలన్నారు. జిల్లాలో ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్స్ ని కార్పోరేట్ స్కూల్ లకు దీటుగా అడ్మిషన్లు చేయించి మౌలిక సదుపాయాలు కల్పించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసులకు గురైన కుటుంబాలకు సాంక్షన్ అయిన అమౌంట్ ను ఇప్పటివరకు ఇవ్వలేదని, తక్షణమే ఇప్పించి, వారి అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ మాసంలో జరిగే మహనీయులకు అంబేద్కర్ రిజర్వేషన్ పొంది ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగికి ఆ డిపార్ట్మెంట్లలో తప్పనిసరిగా అన్ని కార్యక్రమాలు చేసేలా ప్రతీ కార్యక్రమానికి అటెండ్ అయ్యేలా అత్యధిక మెజార్టీని కూడా పెట్టడానికి పనిచేసేలా ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. దళిత విద్యార్థులకి స్కాలర్షిప్ ను మెరుగుపరిచి అందరికీ వచ్చేలా చూడాలి. కేంద్ర ప్రభుత్వం వార్షిక ఆదాయాన్ని 12లక్షల70వేలకు పెంచిందని, దళిత కుటుంబాలకు వార్షిక ఆదాయం 12 లక్షల 70వేలు ఉన్నా ప్రభుత్వం పథకాలు కార్పొరేషన్ లోన్ స్కాలర్షిప్ లను అందేలా చూడవలసిన బాధ్యత కలెక్టర్ పై ఉన్నదన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి డివిజన్లో ప్రతి మండలాలలో ఉన్న ప్రభుత్వ భూములను పేద దళిత కుటుంబాలకు పట్టాలిచ్చి ఆదుకోవాలని దావు రమేష్ ఈ సందర్భంగా అధికారులను కోరారు.

# భద్రాచలం మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు.



**భద్రాచలం: ఏప్రిల్ 5 (నేటి దర్శిని):** భద్రాచలం పట్టణంలో మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని, 'బాబుజీ'గా సుపరిచితులైన డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు భద్రాచలం సర్పంచ్ పూనేం కృష్ణదొర కలిసి బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ: దేశాభివృద్ధిలో, ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబు జగజ్జీవన్ రామ్ చేసిన సేవలు అజరామరం. స్వాతంత్ర్య సమరయోధునిగా, రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా ఆయన అందించిన సేవలు వెలకట్టలేనివి. దేశానికి రక్షణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో 1971 పాకిస్థాన్ యుద్ధంలో భారత్ సాధించిన విజయంలో ఆయన పాత్ర కీలకమైనది. అలాగే వ్యవసాయ శాఖ మంత్రిగా 'హరిత విప్లవం' ద్వారా దేశాన్ని ఆహార నిల్వల్లో స్వయం సమృద్ధి సాధించేలా చేసిన గొప్ప దార్శనికుడు ఆయన. సుదీర్ఘ కాలం పార్లమెంటు సభ్యునిగా ఉండి, అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన బాబుజీ.. సామాజిక సమానత్వం కోసం నిరంతరం పోరాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పని చేయాలి" అని పిలుపునిచ్చారు. సర్పంచ్ పూనెం కృష్ణదొర మాట్లాడుతూ.. బాబుజీ జీవితం నేటి తరం యువతకు ఒక గొప్ప పాఠమని, ఆయన చూపిన బాటలో నడవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి శ్రీనివాస్, కార్యదర్శి సున్నం రమేష్ , బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కోటా దేవదానం, టిఎస్ జీవో మాజీ అధ్యక్షులు చల్లగుండ్ల నాగేశ్వరరావు, భగవాన్ స్వీట్స్ అధినేత జి ఎస్ శంకర్రావు, డాక్టర్ భాను ప్రసాద్, మాదిగ జేఏసీ నాయకులు డాక్టర్ ఆర్ నారాయణ, అరికెళ్ల తిరుపతిరావు, గురజాల వెంకటేశ్వర్లు, ఈటే రాజేశ్వరరావు, భీమపాక పెదరాజు, ముద్దా పిచ్చయ్య, కోట కిషోర్ మహారాజ్, పొడుతూరి ప్రేమ్ సాయి, కొత్తపల్లి కృష్ణార్జునరావు, పేరాల నాగరాజు, నడిపింటి మధుమహారాజ్, ఏర్పుల వెంకన్న, బాసిపోగు శ్రీనివాస్, బొక్క రాంబాబు, తోకల దుర్గాప్రసాద్, విస్సంపల్లి ముత్యం, పూస సాయి బాబా, కొప్పుల శేఖర్, మోదుగు ప్రకాష్, నంద్రు రాజు, మురికిపూడి వీర్రాజు, కొప్పుల వెంకన్న, బొరగల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక అసమానతల కోసం పోరాడిన మహానేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్: వరంగల్ జిల్లా కలెక్టర్



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 5 (నేటి దర్శిని బ్యూరో):** సామాజిక అసమానతలు అన్యాయాలపై నిరంతరం పోరాడిన మహానేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ . సత్య శారద అన్నారు. వరంగల్ నగరంలోని లాల్ బహదూర్ కాలేజీలో ఆదివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కులాంతర వివాహం చేసుకున్న 4 జంటలకు ఒక్కొక్కరికి రూపాయలు 2.5 లక్షలు విలువైన బాండ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు అల్పాహారం వడ్డించిన కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులు







**ఎల్.బి.నగర్, ఏప్రిల్05 (నేటి దర్శిని):** కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో అనాథ పిల్లల వసతిగృహంలో సేవా కార్యక్రమం నిర్వహించి పిల్లలకు అల్పాహారం ఏర్పాటు చేశారు. సమితి సభ్యులు స్వయంగా ముందుండి పిల్లలకు అల్పాహారం వడ్డించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ, ఈ ప్రపంచంలో భోజన సేవకన్నా గొప్ప సేవ మరొకటి లేదని తెలిపారు. అవసరంలో ఉన్న వారికి ఆహారం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కుష్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి మనోజ్ గుప్తా, సభ్యులు సిద్ధార్థ్ పాల్చం, సునీల్ దరాడే తదితరులు పాల్గొని అనాథ పిల్లలకు అల్పాహారం వడ్డించారు. కార్యక్రమం హర్షాతిరేక వాతావరణంలో జరిగింది.

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు సాకారం చేయాలి: కలెక్టర్ సి నారాయణ రెడ్డి






**హైదరాబాద్, ఏప్రిల్05 (నేటి దర్శిని):** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్ నగరంలోని నాంపల్లిలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలోని అసమానతలు, దురాచారాలు నిర్మూలనకు, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు జీవితాంతం పోరాడిన మహనీయుడిగా బాబు జగ్జీవన్ రామ్‌ను కొనియాడారు. స్వతంత్ర భారతదేశ తొలి దశలో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా సేవలందించిన ఆయన, తరువాత కేంద్ర వ్యవసాయ మరియు రక్షణ శాఖల మంత్రిగా, అనంతరం ఉప ప్రధానమంత్రిగా దేశానికి విశిష్ట సేవలు అందించారని గుర్తుచేశారు. దాదాపు ఐదు దశాబ్దాలపాటు ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన గొప్ప నాయకుడిగా ఆయనను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ, దళిత వర్గాలకు రిజర్వేషన్ల అమలులో బాబు జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారని వివరించారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామరావు, దళిత సంఘాల నాయకులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**యాచారం,ఏప్రిల్ 5, ( నేటి దర్శిని ప్రతినిధి):** స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ దళిత నాయకుడు బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా యాచారం మండలంలోని చౌదర్ పల్లి గ్రామంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ఆయన విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘ నాయకులు ప్రజా ప్రతినిధులు,గ్రామస్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కేశమోని రాజు, వార్డ్ నెంబర్లు మాజీ ఉప సర్పంచ్ గొల్లపల్లి శ్రీధర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ అమీర్పేట కృష్ణ, ఐ ఎన్ టి యు సి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్ము సురేష్,అంబేద్కర్ యూత్ అధ్యక్షులు సిద్దాపురం శ్రీకాంత్, అంబేద్కర్ కమిటీ సభ్యులు,కొమ్ము యాదయ్య,నీరటి రాజు,కంబాల పల్లి కృష్ణ,తిప్పర్తి రాములు, కొమ్ము ఎల్లయ్య,సండూరి రవి,కొమ్ము మల్లయ్య,అమిర్పేట్ బుగ్గరాములు,బొద్రమోని రాజు,గోరిగే బీరప్ప,నర్సింహ్మా,చాకలి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ ఎనలేని కృషి: బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 3 (నేటి దర్శిని బ్యూరో):** భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని ఆ మహనీయునికి వరంగల్ జిల్లా దేశాయిపేటలో వారి విగ్రహానికి బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని, దేశానికి ఆయన చేసిన సేవలు నిరుపమానమని కొనియాడారు. దళితుల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృషి చేద్దామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జన్ను సుబ్రహ్మణ్యం, మాదాసు రాజు, జిల్లా నాయకులు కనుకుంట్ల రంజిత్ కుమార్, గోకే వెంకటేష్, ఎరుకల రఘునారెడ్డి, మండల అధ్యక్షులు విప్ప సుధాకర్, మహమ్మద్ రఫీ, మండల నాయకులు మల్లికార్జున్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాల విజయానికి ప్రభుత్వము ప్రజల సహకారం కీలకం

● ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 5 (నేటి దర్శిని బ్యూరో):** అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి నిర్ణయిత సమయంలో పూర్తి చేసేలా కృషి చేస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ నగరంలోని 58వ డివిజన్ పరిధిలోని ఎన్జీవో స్ కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధి పనులను దశలవారీగా కొనసాగిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో పాదయాత్రలో ప్రజలు తెలియజేసిన సమస్యలను గుర్తించి ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని తెలిపారు .నియోజకవర్గంలోని 26 డివిజన్లో ప్రత్యక్షంగా పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపంలో రూపొందించినట్లు తెలిపారు .ప్రభుత్వ యంత్రాంగం ప్రజల వద్దకి చేరిలా చర్యలు తీసుకుంటున్నామని, అన్ని శాఖల అధికారులు నేరుగా ప్రజల మధ్య ఉంటూ సేవలు అందించేలా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు .అభివృద్ధి కార్యక్రమాల విజయానికి ప్రభుత్వము ప్రజల సహకారం కీలకమని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు సహకారం అందించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, ప్రజాప్రతిని ధులు ,నాయకులు ,ప్రజలు పాల్గొన్నారు.

# దళిత బిడ్డలకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశం జగ్జీవన్ రామ్ దే : ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- ఏప్రిల్ 05 ,2027 నాటికి జగ్జీవన్ రామ్ కొత్త కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తా
- అంబేద్కర్, జగ్జీవన్ రామ్ పేరు మీద 2కోట్లతో భవనాన్ని నిర్మిస్తా
- జగ్జీవన్ రామ్ సూచించిన మార్గంలోనే పని చేస్తా



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 5 (నేటి దర్శిని బ్యూరో):** దేశ స్వాతంత్రం కోసం కుల రహిత సమాజం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితుల సమగ్రాభివృద్ధికి డాక్టర్ బీఆర్. అంబేద్కర్ , డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ రెండు కళ్ళ లాంటి వారని కొనియాడారు. అంబెద్కర్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగం రచిస్తే, ఆ రాజ్యాంగ ఫలాలు అందడానికి అవి అమలయ్యే విధంగా కృషి చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. తన జీవిత కాలం మొత్తం అణగారిన వర్గాల కోసం కృషి చేశారన్నారు. 1908లో ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన జగ్జీవన్ రామ్ అతి చిన్న వయసులోనే కేంద్ర మంత్రి అయ్యారని పేర్కొన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలు ఎంతో గొప్పవని, చిరస్మరణీయమని కొనియాడారు. దేశంలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, దళితుల పిల్లలు పేదరికం వల్ల చదువుకోలేక పోతున్నారని వారి కోసం ప్రత్యేక హాస్టల్స్ ప్రవేశ పెట్టాలని అలోచించి దేశవ్యాప్తంగా సోషల్ వెల్ఫేర్ హాస్టల్లను తీసుకువచ్చారని అన్నారు. ఈ హాస్టల్స్ లో చదువుతున్న దళిత బిడ్డలు ఎందరో అత్యున్నత స్థాయికి ఎదుగుతున్నారని తెలిపారు. అలాగే దేశంలో నిరుపేద ప్రజల ఆకలి తీర్చేందుకు రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణి చేయాలని ఆలోచన చేసిన గొప్ప మహనీయుడని వెల్లడించారు. దళితులు పరిపాలన చేయలేరని ఆలోచనలు కలిగిన సమాజంలో అవకాశం ఇస్తే దళితులు ఏదైనా చేయగలరని మంత్రిగా ఏ శాఖ ఇచ్చిన సమర్థవంతంగా పని చేసి నిరూపించిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు. అలాంటి మహనీయుని జయంతి వేడుకలను ప్రతీ ఒక్కరూ జరుపుకోవాలని సూచించారు. ఆయన ఆశయాల సాధన కోసం అన్ని వర్గాలు ఏకమై పాటుపడాలని ఆకాంక్షించారు.మనకు అవకాశం వస్తే సమాజానికి ఎం చేయగలమని ఆలోచించాలే గాని స్వార్థ ప్రయోజనాల కోసం కాదని అన్నారు. నాకు సోషల్ వెల్ఫేర్ మంత్రిగా అవకాశం వచ్చినప్పుడు రాష్ట్రంలో ఒకేసారి 100 గురుకుల పాఠశాలలను ప్రారంభించానని అలాగే అప్పటికే ఉన్న గురుకులాలను ఇంటర్ వరకు అప్ గ్రేడ్ చేశానని తెలిపారు. 2016లో అంబేద్కర్ 125జయంతి సందర్భంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎం చేద్దామని అడిగినప్పుడు 125 గురుకులాలు ఏర్పాటు చేయాలని చెప్పి 125ఎస్సి గురుకులాలు ఏర్పాటు చేయించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహం శిథిలావస్థలో ఉందని దాని స్థానంలో వచ్చే ఏప్రిల్ 05 2027 నాటికి కొత్త కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్, జగ్జీవన్ రామ్ ల పేరు మీద 2కోట్లతో అత్యాధునిక సౌకర్యాలతో భవనాన్ని నిర్మిస్తానని చెప్పారు. 2004 నుండి 2023 వరకు ఎమ్మెల్యేలుగా ఉన్న వారు ఎం చేశారో మీ అందరికీ తెలుసని, చిల్లర మాటలు, చిలిపి చేష్టలతో నియోజకవర్గ పరువు తీసారని అన్నారు. రాజకీయంగా ఎదుర్కొలేక వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని అలాంటి వారి మాటలు నేను పట్టించుకోనని తెలిపారు. జగ్జీవన్ రామ్ సూచించిన మార్గంలో నియోజకవర్గానికి మంచి పేరు తెచ్చే విధంగా, మా ఎమ్మెల్యే కడియం శ్రీహరి అని చెప్పుకునే విధంగానే నా పని తీరు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో వెంకన్న, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి..

- సమానత్వానికి ప్రతీక బాబు జగ్జీవన్ రామ్.
- బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి
- అణగారిన వర్గాల అభ్యున్నతికి అంకితమైన మహానేతకు నివాళి





**మిడ్జిల్,ఏప్రిల్ 05, (నేటి దర్శిని ప్రతినిధి):** సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధానిగా సేవలందించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ..డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సామాజిక సమానత్వం, న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన సేవలు చిరస్మరణీయం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ముఖ్యంగా దళితులు, వెనుకబడిన వర్గాల హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడని గుర్తు చేశారు. స్వాతంత్ర్య సమరంలో ఆయన పాత్రతో పాటు, స్వాతంత్ర్యం అనంతరం దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి నివాళులు అర్పించారు.

# దేశ నిర్మాణంలో విశిష్ట పాత్ర పోషించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్: వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

● బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 5 (నేటి దర్శిని బ్యూరో):** దేశ నిర్మాణంలో విశిష్ట పాత్ర పోషించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కొనియాడారు.హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డా.కడియం కావ్య మాట్లాడుతూ సామాజిక సమానత్వం, పేదల సంక్షేమం, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే దళిత వర్గాలకు సమాన అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన సమాన అవకాశాల వల్లనే తాను దళిత బిడ్డగా పార్లమెంట్ స్థాయికి ఎదగగలిగానని పేర్కొన్నారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమాజం మరింత చైతన్యంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా విద్యా రంగంలో ప్రభుత్వ, కార్పొరేట్ పాఠశాలల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని, దళిత మేధావులు విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఎస్సీ వర్గాలు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వచ్చే ఏడాదిలో బాబు జగజీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈకార్యక్రమంలో వరంగల్ పశ్చిమఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఎంఆర్‌పీఎస్ సీనియర్ నాయకులు, ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానేత బాబు జగ్జీవన్ రామ్


మిడ్జిల్ గ్రామపంచాయతీ


మిడ్జిల్ అంబేద్కర్ భవన్ లో


పెద్ద గుండ్ల తండా గ్రామపంచాయతీ


వాడియాల గ్రామంలో

**మిడ్జిల్,ఏప్రిల్ 05 (నేటి దర్శిని ప్రతినిధి ),:** భారతదేశ మాజీ ఉప ప్రధాని, సమతవాది బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతి వేడుకలు మిడ్జిల్ మండల కేంద్రంలో మండలంలోని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో... స్థానిక అంబేద్కర్ భవన్ లో అంబేద్కర్ సంఘం, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాబు జాగ్జీవన్ చిన్ననాటి నుంచే సామాజిక అసమాన తలపై పోరాటం చేశారని.స్వాతంత్ర్యం తరువాత కేంద్ర మంత్రిగా పలు కీలక పదవు లు నిర్వహిస్తూ దేశ అభివృ ద్ధికి విశేషంగా సేవలందించా రని పేర్కొన్నారు. ముఖ్యం గా వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో ఆయన చేసిన సంస్కరణలు దేశానికి మేలు చేశాయనీ అన్నారు.దళితుల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన ఆయనను "బాబు జీ" అని ప్రజలు ప్రేమతో పిలిచేవారని నేతలు పేర్కొన్నారు. సమానత్వం, న్యాయం, ప్రజాసేవ అనే విలువలను ఆయన తన జీవితంతో చాటిచెప్పారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సమస్యల పరిష్కరించాలని మంత్రి తుమ్మలకు వినతిపత్రం



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 5 (నేటి దర్శిని బ్యూరో):** చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వరంగల్ నగరానికి చెందిన పద్మశాలి చేనేత కార్మికులు హైదరాబాదులో మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, వరంగల్ నగర 20 డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ ,పద్మశాలీలు పాల్గొన్నారు.

## వేయి స్తంభాల దేవాలయం పునరుద్ధరణ....!



**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 5 (నేటి దర్శిని బ్యూరో):** వరంగల్ నగరంలోని చారిత్రాత్మకమైన కాకతీయుల కాలంలో నిర్మించబడిన వేయి స్తంభాల దేవాలయము కట్టడాల అభివృద్ధిపై కేంద్ర పురావస్తు శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ప్రదక్షణ మార్గం, మండపాలు, దక్షిణ ద్వార నిర్మాణం, ఫ్లోరింగ్ పనులు పూర్తి చేయనున్నారు . అందుకుగాను14.14 కోట్లతో పునరుద్ధరణ పనులు చేపట్టుటకు టెండర్లు పిలిచినట్లు సమాచారం. మట్టిలో కూరుకపోయిన పాత నిర్మాణాలను బయటకు తీసి దేవాలయం వైభవాన్ని పునరుద్ధరించనున్నారు. దేవాలయంలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక డ్రైనేజీ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేను విమర్శిస్తే ఊరుకునేది లేదు

- మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు
- మాజీ ఎమ్మెల్యే తనయుడు నోటిని అదుపులో ఉంచుకోవాలి



**యాచారం, ఏప్రిల్ 05 ( నేటిదర్శిని):** మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి తనయుడు మంచి రెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి తన నాలుకను అదుపులో ఉంచుకోవాలని లేదంటే ఖబర్దార్ అని మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు ఇతర కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మస్కు నరసింహ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మాజీ ఎంపీపీ, జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, మండల అధ్యక్షుడు మస్కు నరసింహ మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే తనయుడు గుండాల ప్రవర్తిస్తూ తన తండ్రి వయసున్న ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని బిడ్డ అంటూ తొడలు కొట్టడం అహంకారానికి నిదర్శనం, ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు ఔటర్ రింగ్ రోడ్డు వద్ద తమను భయభ్రాంతులకు గురి చేయడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో ఐదో అరుస్థానాలు 35 ఓట్ల తేడాతో కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందని చెప్పారు. మున్సిపల్ పరిధిలో 3,500 పైచిలుకు ఓట్లు కాంగ్రెస్ పార్టీకి అధికంగా వచ్చాయన్నమాట వాస్తవం అన్నారు. ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రి, ఇబ్రహీంపట్నం చెరువు కట్ట సుందరీ కరణ, 200 కోట్లతో 100 రోడ్లకు శంకుస్థాపనలు ఇలా పెద్ద ఎత్తున ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఇబ్రహీంపట్నంను అభివృద్ధి చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు ఓర్వడం లేదన్నారు. 40,000 ఓట్ల మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని రెండున్నర ఏళ్లుగా మొద్దు నిద్రపోయి నేడు ప్రజల్లోకి వచ్చి అవాక్కులు, చవాక్కులు చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. మాజీ ఎమ్మెల్యే స్వంత గ్రామములో సర్పంచ్ గా, సహకార బ్యాంకు చైర్మన్ గా ఓడిపోయారని తమ ఎమ్మెల్యేను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అభివృద్ధికి అవరోధంగా అడ్డు రావద్దని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుండ్ల వెంకట్ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ గులాం అక్బర్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్, జిల్లా నాయకులు ముచ్చర్ల సంపత్ , సర్పంచ్ సపావత్ కిషన్ నాయక్ , కిసాన్ సెల్ మండల్ ప్రెసిడెంట్ లిక్కి పాండురంగారెడ్డి, బి సి సెల్ మండల్ ప్రెసిడెంట్ వరికుప్పల తిరుమలేశ, నాయకులూ దేంది రవీందర్ రెడ్డి , నర్రె శ్రీశైలం , డి జె యాదగిరి , వార్డు సభ్యులు సాజిద్ సాయాజిద్ దేవీసింగ్ తదితరులు పాల్గొన్నారు .

## ఈస్టర్ పండుగ ప్రేమ శాంతి త్యాగానికి ప్రతీక: ఎమ్మెల్యే




**ఉమ్మడి వరంగల్, ఏప్రిల్ 5 (నేటి దర్శిని బ్యూరో):** ప్రేమ, శాంతి, త్యాగానికి ఈస్టర్ పండగ ప్రతీక అని, సమాజంలో సోదరభావం పెంపొందించడానికి ఇలాంటి పండగలుఉపయోగపడతాయనివరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ నగరంలోని మ్యూజికల్ గార్డెన్ లో ఆదివారం క్రైస్తవుల పవిత్ర పండుగ ఈస్టర్ ప్రత్యేక ప్రార్థన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆనందంగా, ఐక్యతతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రత్యేక ప్రార్థన లు నిర్వహించి, క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో ఈస్టర్ వేడుకలలో పాల్గొన్న మధుయాష్కి గౌడ్






**ఎల్బీనగర్; ఏప్రిల్, 5 (నేటి దర్శిని):** ఎల్బీనగర్ రాక్ హిల్స్ కాలనీలోని యూనివర్సల్ బాప్టిస్ట్ చర్చిలో ఈస్టర్ పర్వదినం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చర్చిలోని పాస్టర్లు ఆయనకు ఆశీర్వాదం అందించారు. అనంతరం మాట్లాడిన మధుయాష్కి గౌడ్, ఏసుక్రీస్తు బోధనలు మానవత్వం, ప్రేమ, సేవ అనే విలువలను సమాజానికి నేర్పాయని తెలిపారు. ప్రతి వ్యక్తి పరస్పరం సహకారం, సోదరభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం అన్ని మతాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిందని, కానీ కొందరు విద్వేష రాజకీయాల ద్వారా మతాల మధ్య విభేదాలు పెంచేందుకు ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని మతాలను సమానంగా గౌరవించే సెక్యులర్ విధానం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని స్పష్టం చేశారు.రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ప్రేమ, ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో కృషి చేస్తున్నారని, తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం కూడా అన్ని మతాలను గౌరవిస్తూ ప్రజా సంక్షేమాన్ని కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి ప్రెసిడెంట్ ఆర్. గిడియన్ ప్రేమ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జి. ఆల్ఫ్రెడ్ (రిటైర్డ్ ఐపీఎస్), సెక్రటరీ ఎబెనైజర్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఏసుదాస్, బిషప్ భక్తవత్సలం, సంపత్, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుడ్డా సత్యనారాయణ, గడ్డిఅన్నారం డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్ యాదవ్, దేవాలయ కమిటీల డైరెక్టర్లు కంచర్ల కవిత, భవాని శంకర్, నాయకులు షరీఫ్, కందికంటి శ్రీధర్ గౌడ్, చెరుకు చిరంజీవి గౌడ్, శ్రీనాథ్, శరత్ యాదవ్, రమేష్, నందకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకుల



**ఎల్.బి.నగర్,ఏప్రిల్05 (నేటి దర్శిని):** ఈస్టర్ పండుగ సందర్భంగా వనస్థలిపురంలోని బాప్టిస్ట్ చర్చ్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. మిత్రులు రోషన్, సునిల్ ఆహ్వానం మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో వనస్థలిపురం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ (రవన్న)తో పాటు చైతన్యపురి బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు క్రైస్తవ సోదర సోదరీమణులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రేమ, త్యాగం, శాంతి సందేశాన్ని సమాజంలో విస్తరించాలని ఆకాంక్షించారు. పండుగలు అన్ని వర్గాల మధ్య ఐక్యతను పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి బిఆర్ఎస్ నాయకులు చింటు, పులి కిరణ్, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ బోయిన్ పల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా సుంకరి సతీష్ పటేల్



**మల్కాజిగిరి, ఏప్రిల్05 (నేటి దర్శిని):** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా సుంకరి సతీష్ పటేల్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమం ఎల్‌బీ నగర్ నియోజకవర్గంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున యువజన కాంగ్రెస్‌లో చేరడం ఆనందదాయకమన్నారు. యువజన కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా రానున్న రోజుల్లో భారీగా చేరికలు జరుగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఇంచార్జ్ యరమల రాం రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బొమ్మక్ అజయ్, కూకట్‌పల్లి నియోజకవర్గ అధ్యక్షుడు ఎండి సలీమ్‌తో పాటు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సత్యనగర్‌లో నీటి సమస్యకు పరిష్కారం

- మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్‌కు ఘన సన్మానం



**కొత్తపేట, ఏప్రిల్05 (నేటి దర్శిని):** కొత్తపేట డివిజన్ పరిధిలోని సత్యనగర్ కాలనీలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న తక్కువ నీటి ఒత్తిడి సమస్యకు పరిష్కారం లభించడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించిన మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ గారిని ఆదివారం కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా తాగునీటి సరఫరా సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, సమస్య తీవ్రతను గుర్తించిన నాయకోటి పవన్ కుమార్ కొత్త పైప్‌లైన్ మంజూరు చేయించడంతో పాటు అమలు ప్రక్రియను వేగవంతం చేశారు. దీంతో ప్రస్తుతం కాలనీలో నీటి ఒత్తిడి సమస్య పూర్తిగా పరిష్కారమై, ప్రజలకు తగినంత నీటి సరఫరా అందుతోంది. ఈ సందర్భంగా కాలనీవాసులు ఆయనకు శాలువా కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ప్రజల సమస్యలపై స్పందించి పరిష్కారం చూపినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనగర్ కాలనీ సభ్యులు రవికుమార్, విరూపాషా రెడ్డి, నరేష్, టింకు తదితరులు, అలాగే బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎల్‌బీనగర్‌లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**ఎల్బీనగర్, ఏప్రిల్05 (నేటి దర్శిని):** స్వాతంత్ర సమరయోధుడు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎల్‌బీనగర్‌లో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎల్‌బీ నగర్ రింగ్ రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి జక్కిడి రఘువీర్ రెడ్డి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కలగాలనే ఆయన ఆశయం నేటికీ ప్రాసంగికమైందని పేర్కొన్నారు. ఆయన చూపిన సేవామార్గం యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. అలాగే సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆడాల రమేష్, నరసింహా, యాదగిరి, జయంత్, రాములు, నర్సయ్య, నవీన్, సతీష్, వరుణ్ గౌడ్, సాయి గౌడ్, మణికంట, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చైతన్యపురిలో ఘనంగా హిందూ సమ్మేళనం



**ఎల్.బి.నగర్, ఏప్రిల్05 (నేటి దర్శిని):** చైతన్యపురి డివిజన్ పరిధిలోని భవాని నగర్‌లో ఆదివారం హిందూ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భవాని నగర్, ద్వారకాపురం, విద్యుత్ నగర్, న్యూ దిల్‌సుఖ్ నగర్, వికాస్ నగర్ కాలనీలకు చెందిన సభ్యులు కలిసి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమ్మేళనంలో చైతన్యపురి మాజీ కార్పొరేటర్ రంగా నరసింహ గుప్త, బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఐక్యత, సాంస్కృతిక విలువల పరిరక్షణ ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రజల్లో చైతన్యం పెంపొందించడంతో పాటు సమాజానికి దిశానిర్దేశం చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో చైతన్యపురి మాజీ కార్పొరేటర్లు విట్టల్ రెడ్డి, హిందూ ప్రచారకులు వెంకట నివాస్, హిందూ కమిటీ సభ్యులు లక్ష్మీ నారాయణ, రమాచారి, రాఘవేందర్, సంతోష్, శ్యామ్, శోభారాణి, శేషకుమారి, వినోద్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# సింగం దొడ్డి గ్రామంలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఘన ఏర్పాట్లు





**మిడ్జిల్, ఏప్రిల్ 05 (నేటి దర్శిని ప్రతినిధి):** మిడ్జిల్ మండల పరిధిలోని సింగం దొడ్డి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్థులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి, మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గౌరవ అతిథులుగా పాల్గొననున్నారు. వారి సమక్షంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. విగ్రహావిష్కరణ సందర్భంగా అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. యువతలో రాజ్యాంగ విలువలు, సమానత్వ




భావనలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామంలోని యువజన సంఘాలు, అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడానికి సిద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు భారీగా హాజరుకావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరిస్తున్నారు. అంబేద్కర్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, ఆయన చూపిన సమానత్వం, న్యాయం, హక్కుల కోసం పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా ఉండాలని ప్రముఖులు పేర్కొన్నారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం గ్రామ చరిత్రలో ఒక ముఖ్య ఘట్టంగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# డ్రగ్స్‌కు ‘నో’ చెప్పాలి...

## యువతకు ఉప్పల శ్రీనివాస్ గుప్త పిలుపు




**నాగోలు, ఏప్రిల్05 (నేటి దర్శిని):** నాగోలు లోని టెకియరైడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డిఆర్ఎఫ్ ట్రైనింగ్ సెంటర్‌లో ఆదివారం ఉదయం నిర్వహించిన “ఎస్‌బీఐ మైల్ ఫర్ ఎడ్యుకేషన్” ఫండ్‌రైజింగ్ రన్ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. 1కే, 2కే, 3కే, 5కే విభాగాల్లో నిర్వహించిన ఈ రన్‌లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటువంటి సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం నిర్వహించే కార్యక్రమాలు ప్రజల్లో చైతన్యాన్ని పెంచుతాయని తెలిపారు. ఈ రన్‌లో దాదాపు వెయ్యి మంది




పురుషులు, మహిళలు పాల్గొనడం విశేషమని అన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఆయన స్పష్టంగా సూచించారు. డ్రగ్స్ అనేవి కేవలం క్షణిక మత్తు మాత్రమేనని, కానీ అవి జీవితాంతం బాధలను మిగుల్చుతాయని హెచ్చరించారు. ఆరోగ్యం, కుటుంబం, భవిష్యత్తును నాశనం చేసే డ్రగ్స్‌కు ‘నో’ చెప్పి, మంచి మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్యాచరణను రూపొందించినట్లు తెలిపారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ కొండ, టెకియరైడ్ ఆర్గనైజేషన్ సభ్యులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**హైదరాబాద్, ఏప్రిల్05 (నేటి దర్శిని):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పిట్టలగూడెం 1990-91 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం హైదరాబాద్‌లోని జి.ఆర్.కె. ఫంక్షన్ హాల్‌లో స్నేహ సమ్మేళనం నిర్వహించారు. దాదాపు మూడు దశాబ్దాల అనంతరం కలుసుకున్న విద్యార్థులు ఆనందోత్సాహాలతో పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబోధన చేసిన గురువులు ముత్యంరెడ్డి, యాదగిరి, అశోక్ కుమార్ రావు, సత్యంరెడ్డి గారులను ఘనంగా సన్మానించారు. గురువుల పట్ల ఉన్న కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేస్తూ వారు చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు తమ పాఠశాల రోజులలోని అనుభవాలు, స్నేహబంధాలు, గురువుల మార్గదర్శకత్వం గురించి భావోద్వేగంగా మాట్లాడారు. విద్యార్థి దశలో నేర్చుకున్న విలువలు తమ జీవితాల్లో ఎంతగానో ఉపయుక్తమయ్యాయని పేర్కొన్నారు. ఈ సమ్మేళనంలో నాగమోహన్, యాదగిరి, సువర్ణ, సుజాత, జ్యోతి, లింగయ్య, శ్రీనివాసులు, రాజేశ్వర్, నరసింహ, వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకుడు లక్ష్మణ రావు మాట్లాడుతూ, ఈ సమ్మేళనం ద్వారా పాత స్నేహాలను మరింత బలోపేతం చేసుకోవడం సంతోషకరమని తెలిపారు.







## టొవినో థామస్ 'పల్లిచట్టంబి'
# తెలుగు ట్రైలర్ విడుదల

మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'పల్లిచట్టంబి' . వరల్డ్ వైడ్ ఫిలిమ్స్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. ఈ చిత్రం ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా సినిమా నుంచి తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.ఇక ట్రైలర్ చూస్తుంటే.. చారిత్రక నేపథ్యంలో సాగే సినిమా అని తెలుస్తుంది. ఇందులో టొవినో థామస్ ఒక మాస్ మరియు పవర్‌ఫుల్ లుక్‌లో కనిపిస్తున్నారు. 19వ శతాబ్దపు కేరళ సామాజిక పరిస్థితులను కళ్లకు కట్టినట్లు చూపించబోతున్నారని అర్థమవుతోంది. 'క్వీన్', 'జన గణ మన' వంటి సెన్సేషనల్ హిట్స్ అందించిన డిజో జోస్ ఆంటోనీ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా. కయాడ్‌లోహార్ కథానాయికగా నటిస్తుంది. 'పల్లిచట్టంబి' అంటే ఆ కాలంలో ఒక ప్రాంతానికి రక్షకుడిగా ఉన్న వ్యక్తి అని అర్థం. మలయాళంతో పాటు తెలుగు, తమిళం, కన్నడ మరియు హిందీ భాషల్లో ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కాబోతుంది.

## అందంతో గత్తరలేపిన రాజాసాబ్ ముద్దుగుమ్మ రిద్ధి కుమార్..

అందాల ముద్దుగుమ్మ రిద్ధి కుమార్.. ఈ అమ్మడు రాజ్ తరుణ్ హీరోగా నటించిన లవర్ అనే సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అరంగేట్రం చేసింది. లవర్ సినిమాలో అందం, అభినయంతో కట్టిపడేసింది రిద్ధి కుమార్. చాలా కాలం గ్యాప్ తీసుకున్న తర్వాత ప్రభాస్ నటించిన రాధేశ్యామ్ సినిమాలో కీలకపాత్రలో కనిపించింది.ఈ సినిమాలో ఆమె చేసింది చిన్న పాత్రే అయినా తన నటనతో ఆకట్టుకుంది ఈ చిన్నది. రాధేశ్యామ్ సినిమాలో ఒక చిన్న పాత్రలు తళుక్కున మెరిసింది ఈ ముద్దుగుమ్మ. రాధేశ్యామ్ సినిమాలో అర్చరీ ప్లేయర్ గా కనిపించింది. ఈ బ్యూటికి అనుకున్నంతగా అవకాశాలు కూడా టాలీవుడ్ లో రావడం లేదు.ఇటీవలే ప్రభాస్ హీరోగా నటించిన రాజా సాబ్ సినిమాలో నటించింది. రాజా సాబ్ సినిమాలో ఓ హీరోయిన్ గా నటించింది కానీ ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. రాజాసాబ్ సినిమాలో గ్లామరస్ గా కనిపించి కవ్వించింది ఈ సుందరి. కానీ తెలుగులో పెద్దగా ఆఫర్స్ అందుకోలేకపోతుంది. అలాగే అటు మలయాళంలోనూ వరుస ఆఫర్స్ వస్తున్నాయి. తాజాగా ఈ బ్యూటీ లేటెస్ట్ ఫోటోస్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. నెట్టింట గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ కవ్విస్తుంది. కెరీర్ తొలినాళ్లలో ఈబ్యూటీ గ్లామర్ రోల్స్ చేసేందుకు అంతగా ఆసక్తి చూపించలేదు. దీంతో ఈ భామకు అవకాశాలు అంతగా రావడం లేదని టాక్ వినిపిస్తుంది. ప్రస్తుతం గ్లామర్ రోల్స్ లోనూ కనిపిస్తూ మెప్పిస్తుంది రిద్ధి కుమార్.




## బర్త్‌డే స్పెషల్..
## 'మైసా' నుంచి రష్మిక వైల్డ్ లుక్ పోస్టర్




నేషనల్ క్రష్ రష్మిక మందన్న పుట్టినరోజు (ఏప్రిల్ 5) సందర్భంగా ఆమె నటిస్తున్న తాజా చిత్రం 'మైసా' నుంచి మేకర్స్ ఒక పవర్‌ఫుల్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా నుంచి రష్మికకు సంబంధించిన ఒక ఇంటెన్స్ అండ్ వైల్డ్ పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. 'ఆమె తన మనోహరమైన రూపంతో మనసులను దోచుకుంది... తన హుందాతనంతో అందరినీ గెలుచుకుంది... ఇప్పుడు ఆమె కేవలం రౌద్రంతో మన ముందుకు రాబోతోంది. ఎప్పటికీ అద్భుతంగా ఉండే రష్మికకు 'మైసా' టీమ్ తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు. థియేటర్లలో ఆమె రౌద్ర ప్రదర్శనను చూడటానికి సిద్ధంగా ఉండండంటూ' చిత్రబృందం రాసుకోచ్చింది.ఈ పోస్టర్‌లో రష్మిక మునుపెన్నడూ లేని విధంగా చాలా 'రా అండ్ రస్టిక్' లుక్‌లో కనిపిస్తోంది. ముఖంపై రక్తపు చారలు, గాయాలతో ఉన్నప్పటికీ.. ఆమె కళ్ళలో కనిపిస్తున్న పట్టుదల మరియు తీవ్రత ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రంలో రష్మిక ఒక పవర్‌ఫుల్ గోండు తెగకు చెందిన మహిళగా నటిస్తున్నట్లు సమాచారం. ఇది ఒక ఫిమేల్ సెంట్రిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఈ సినిమాతో రవీంద్ర పుల్లె దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ భారీ పాన్-ఇండియా చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 2026 లోనే ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

## రాయలసీమ
# అభిమానులతో రణబాలి




వివాహానంతరం విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న కలిసి నటిస్తున్న చిత్రం 'రణబాలి'. 19వ శతాబ్దంలో జరిగిన యథార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ పీరియాడిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కి రాహుల్ సంకృత్యాన్ దర్శకుడు. మైత్రీ మూవీమేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది సెప్టెంబర్ 11న విడుదల కానున్నది. తాజాగా ఈ సినిమా అనంతపూర్ షెడ్యూల్ కంప్లీట్ చేసుకున్నది. ఈ సందర్భంగా అక్కడి స్థానికులు, అభిమానులు బైక్ ర్యాలీని నిర్వహించి, నూతనజంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల పట్ల అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ఫ్యాన్‌మీట్‌లో రాయలసీమ అభిమానులను విజయ్ దేవరకొండ కలుసుకొని ఆనందంగా గడిపారు. రాయలసీమకు ఎప్పుడు వచ్చినా సొంతూరుకి వచ్చిన అనుభూతి కలుగుతుందని విజయ్ దేవరకొండ అన్నారు. ఇందులో విజయ్ దేవరకొండ 'రణబాలి' అనే యోధుడిగా నటిస్తుండగా, అతని భార్య జయమ్మగా రష్మిక మందన్న కనిపించనున్నది.

Published and Owned By Katta Hima Pavani Published at H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505. Printed at Smilys Online 6-7-48, Vanasthalipuram Shopping Complex, Ranga Reddy District, Telangana-500070, Editor: Katta Hima Pavani, PRGI NO: TGTEL/25/A0471, Phone: 94920 33365